10.2.1995 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి : 67, సంచిక : 6, విడిప్రతి : రు. 2.00 లు

Phone : 27354. Regd No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

**NEELIMA TOWERS**
A.C. CENTRE, NELLORE - 524 001. PH: 23113

మా కాంప్లెక్స్‌లో వ్యాపారమునకు అనువైన షాపు రూములు నిర్మించి ఇవ్వబడును.

10.2.95 నుండి సంప్రదించండి.

### కాంగ్రెస్ నాయకులతో సన్నిహితంగా మెలిగితే..

# ప్రభుత్వ ద్రోహం చేసినట్లే భావిస్తాను!

ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు పరిపాలనా పగ్గాలను తన చేతిలో పట్టుకోవడానికి శతధా ప్రయత్నిస్తున్నారు. అధికార యంత్రాంగం పైన తనకు పూర్తి అదుపు రాలేదనే ఆవేదన ఆయనలో తరచు కన్పిస్తున్నది. అప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు నెలల వ్యవధిలో అధికార యంత్రాంగాన్ని మొత్తంగా మార్చి పారేశారు. డిఎస్‌పి స్థాయి నుంచి డిజిపి వరకు; సబ్ కలెక్టర్ల నుంచి ఛీఫ్ సెక్రటరీ వరకు ఐపిఎస్, ఐఎఎస్ అధికారులను కొన్ని వందల సంఖ్యలో తారుమారు చేశారు. ప్రతి శాఖలో, ప్రతి విభాగంలో అధికారుల పునర్వ్యవస్థీకరణ జరిగింది. అయినప్పటికీ ఎన్‌టిఆర్‌లో, మంత్రులలో, ఎమ్మెల్యేలలో ఏదో అసంతృప్తి!! అధికారులు తమకు సహకరించడం లేదని, తమ మాట వినడం లేదని మధనపడి పోతున్నారు. కాంగ్రెస్ నాయకులతో వారికి సంబంధాలున్నా యన్నది అనుమానం; కాంగ్రెస్ నాయకుల మాట ఇంకా చెల్లుబాటు అవుతుందన్నది ఆక్రోశం. ఈ సంబంధాలను ఎట్లా కట్

## కలెక్టర్లకు ఎన్టీఆర్ తీవ్ర హెచ్చరిక!

చేయాలన్న విషయం తెలుగు వీరులకు బోధ పడడం లేదు.

8 తేది జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పబ్లిక్‌గా వ్యక్తం చేశారు. "పలు జిల్లాలలో ఇప్పటికీ కలెక్టర్లు, అధికారులు కాంగ్రెస్ నాయకులతో కలిసి మెలసి వుంటున్నట్లు తెలుస్తోంది. ఇది నేను సహించను. కాంగ్రెస్ వాదులతో సన్నిహితంగా మెలగినా, వారికి పనులు చేసి పెట్టినా ప్రభుత్వ ద్రోహం చేసినట్లు భావిస్తాను. అటువంటి వార్తలు ధృవ పడితే చర్యలు చాలా కఠినంగా వుంటాయిబుబు అని హెచ్చరించారట ఎన్‌టి రామారావుగారు. ఆయన కరకుదనం చూసి బిత్తర పోయారు కలెక్టర్లు.

తెలుగుదేశం నాయకుల నుంచి వస్తున్న ఒత్తిడే ఎన్‌టిఆర్ చేత ఈ ప్రకటన చేయించింది. ఎమ్మెల్యేలు, ఇతర జిల్లా నాయకులు, కార్యకర్తలు తరచు ఇదే ఫిర్యాదు విన్పిస్తున్నారు. రాజధానిలోనూ అదే సమస్య. సీనియర్ ఐఎఎస్ అధికారులు సైతం చంద్రబాబు నాయుడు వంటి ఒకరిద్దరిని మినహాయించి తమమాట వినడం లేదని, తమ కంటే కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రులకు స్పీడుగా పనులు జరిగి పోతున్నాయని మంత్రులు గోల పెడ్తున్నారు. వీటన్నిటినీ విని తట్టుకోలేక ఎన్‌టిఆర్ కలెక్టర్ల సమావేశాన్ని తన హెచ్చరిక జారీకి వేదికగా వాడుకున్నారు.

ఇందులో అధికారులనూ తప్పు పట్టడానికి లేదు. కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించుకొని వచ్చి, ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇప్పించి మరీ జిల్లా కలెక్టర్ల మెడల మీద కూర్చుని పనులు జరిపించు కొనేవారు. పక్కా ఇళ్లు, భూములకు నష్ట పరిహారం, ఇళ్ల స్థలాల పట్టాలు, రోడ్లు, స్కూలుభవనాలు వంటివి తరచు మంజూరౌ తుండేవి. అదే స్పీడుతో

కొరవ 11 పేజిలో

☎: 27567

## VACANT SHOP COUNTERS FOR LET OUT

# AMARAJEEVI PINAKINI SUPER MARKET

(Formerly - PINAKINI SUPERMARKET), Door No. 64 to 67, Trunk Road, NELLORE - 524 001.

1. CUT PIECES
2. HOSIERY MART
3. FURNITURE
4. STAINLESS STEEL
5. HOME APPLIANCES
6. ELECTRICALS & ELECTRONICS
7. MEDICINES
8. READYMADE GARMENTS
9. SWEET STALL
10. XEROX, JOB WORKS, COURRIER.
11. STD, FAX, TELEX
12. GIFTS & NOVELTIES
13. KHADI & HANDLOOM TEXTILES
14. GOLD COVERING ARTICLES
15. PLASTIC & NAME BOARDS
16. COLOUR LAB
17. HARDWARE, PAINTS, SANITARY
18. OPTICALS
19. SHOE MART
20. TRAVEL AGENTS - PASSPORT
21. AUDIO & VIDEO CASSETE LIBRARY
22. AUTOMOBILE - SPARE PARTS
23. CUSTOMS - NOTIFIED SHOP
24. PEN CENTRE
25. SILVER & GOLD JEWELLERY MART
26. GRAPHICS

**Already Occupied Counters:** Watches, Novelties, Provisions, Book Shop, Cosmetics, Travel Goodds, Sarees, Electronics, Beauty Parlour, Books Lending Library.

Financially sound persons may apply for the business counters at the Amarajeevi Pinakini Super Market with the BIODATA. TERMS IN PERSON.

## FURNITURE SUITABLE FOR RESTAURANT - FOR SALE

Chairs - 200, A.C's - 3, Coolers - 3, Kitchen Wear, Stainless Steel Utensils, Tables, Crockery, Cups & Saucers etc.

Available for Reasonable Rate

# రిజర్వేషన్లతో ఉత్సాహం నీరుగారింది!

• స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధమైంది. నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్‌ను హరిజన మహిళలకు రిజర్వు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండల, ప్రాదేశిక నియోజక వర్గాలలో రిజర్వేషన్లు ఈరోజు (10 తేది) నిర్ణయమౌతాయి. జిప్రప హాలులో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రాదేశిక నియోజక వర్గాలలో బిసి, మహిళల సీట్లకు లాటరీ తీస్తారు. జిల్లాలో మొత్తం 553 మండల ప్రాదేశిక నియోజక వర్గాలున్నాయి. ఇందులో షెడ్యూలు తెగలకు 50, షెడ్యూలు కులాలకు 133, వెనుకబడిన తరగుతల వారికి 160 నియోజక వర్గాలు కేటాయించారు. ఓసిలకు 210 సీట్లు మిగుల్తాయి. అయితే వీటిలో మళ్లీ 181 స్థానాలు మహిళలకు రిజర్వు అవుతాయి. షెడ్యూలు తెగలకు 14, షెడ్యూలు కులాలకు 41, వెనుక బడిన తరగతులకు 53, ఓసిలకు 73 సీట్లు మహిళలకు కేటాయింప బడతాయి. అంటే నికరంగా ఓసి కేటగిరిలో పురుషులకు మిగిలే స్థానాల సంఖ్య కేవలం 137.

ఇవన్నీ మండల ప్రాదేశిక నియోజక వర్గాలు. వీటి నుంచి ఎన్నికయ్యే ప్రతినిధులు మండలాధ్యక్షుడ్ని ఎన్నుకొంటారు. మొత్తం 46 మండలాలలో షెడ్యూలు తెగలకు 4, హరిజనులకు 10, వెనుకబడిన తరగతుల వారికి 12 మండలాధ్యక్ష పదవులు రిజర్వు అవుతాయి. ఓసిలకు మిగిలేది 20. మళ్లీ అందులో ఎస్టిలకు ఒకటి, ఎస్సిలకు 3, బిసిలకు 4, ఒసిలకు 7 లెక్కన మండలాధ్యక్ష పదవులను మహిళలకు కేటాయిస్తారు. నికరంగా ఒసిలకు మిగిలే పదవులు కేవలం 13.

**జిల్లాపరిషత్, నెల్లూరు మునిసిపాలిటీలు రెండూ హరిజనులకే కేటాయింపబడనుండడంతో రాజకీయ వాదులలో ఎన్నికల మోజు నీరసించింది. టిక్కెట్లడిగే వారు కరువయ్యారు!**

ఒక్కొక్క మండల పరిధి, ఒక్కొక్క జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గంగా పరిగణనౌతుంది. అంటే మండలాలను వార్డులుగా విభజించి, ప్రతినిధులను ఎంపిక చేసి వారి నుంచి మండలాధ్యక్షుడ్ని ఎంపిక చేసినట్లు; ఒక్కొక్క మండలం ఒక్కొక్క జిల్లా పరిషత్ వార్డుగా పనిచేసే, మొత్తం 46 ప్రతినిధులలో నుంచి జిల్లా . పరిషత్ అధ్యక్షుడ్ని ఎన్నుకొంటారు. ఈ 46 జి.ప. ప్రాదేశిక నియోజక వర్గాలలోనూ మండలాధ్యక్షుల వలె రిజర్వేషన్లు వుంటాయి. ఒక్కొక్క ఓటరు 3 లేదా 4 వేల ఓట్లతో, రెండు మూడు గ్రామాలు కలిసి నిర్ణయించిన మండల ప్రాదేశిక నియోజక వర్గం ప్రతినిధికి; మొత్తం మండలాని కంతా కలిపి వుండే జిప ప్రాదేశిక నియోజక వర్గం ప్రతినిధికి ఓటు చేయవలసి వుంటుంది. మండల ప్రతినిధి మండలాల సమావేశాలలో, జిప్రప ప్రతినిధి జిల్లా పరిషత్ సమావేశాలలో పాల్గొంటారు. మండలాధ్యక్షుడికి జిల్లా పరిషత్‌లో ప్రవేశం వుండదు. జిప్రప ప్రతినిధికి మండల సమావేశాలలో ప్రవేశార్హత లేదు.

రిజర్వేషన్ల విషయం గందరగోళంగా వుంది. ప్రభుత్వ నిర్దేశిక సూత్రాల ప్రకారం ఎస్టిలకు 8 శాతం, ఎస్సిలకు 14 శాతం, బిసిలకు 34 శాతం స్థానాలు రిజర్వు చేయాలి. ఆ ప్రకారం ఎస్టిలకు 4, ఎస్సిలకు 7, బిసిలకు 16 స్థానాలు రిజర్వు కావాలి. కానీ ఎస్సిల సంఖ్యను 10కి పెంచి, బిసిల సంఖ్యను 12కి తగ్గించారు. దీనివల్ల మొత్తం మీద ఒక స్థానం ఓసిలకు అదనంగా లభించింది. నియమాలు ఒక రకంగా వుంటే, రిజర్వేషన్లు ఇంకొక లెక్కలో ఎందుకు వచ్చాయో తెలియదు.

తుది రిజర్వేషన్ల జాబితా ఈ సాయంత్రానికి విడుదల అవుతుంది. అప్పటికి పరిస్థితి తేటతెల్లం కావచ్చు.

* * *

ఇటు జిల్లా ప్రజాపరిషత్, అటు నెల్లూరు టౌన్ మునిసిపాలిటీలు రిజర్వు అయిపోతున్నాయన్న వార్త వెలువడడంతో రాజకీయ వాదులలో నీరసం ఆవహించింది. ఉభయ పార్టీలలోనూ ఈ పదవుల కోసం ఆశపడుతుండిన నాయకులందరూ చప్పబడిపోయారు. ఎవరిలోనూ ఉత్సాహం లేదు. కనీసం మండలాల స్థాయిలోనైనా నాయకులకు తగినన్ని పదవి అవకాశాలు లభించి వుంటే వారిలో ఉత్సాహం వుండేది. కాని 46లో కేవలం 13 చోట్ల మాత్రమే రాజకీయ వాదులకు తమ పదవీకాంక్ష తీర్చుకునే అవకాశం; తక్కిన 33 స్థానాలలో అంటే ముప్పాతిక భాగం జిల్లాలో నాయకులకు ఆశాభంగం కల్గుతున్నది. ఇంక ఎన్నికల సందడి ఎట్లా కల్గుతుంది? పంచాయితీ

కొరవ 7 పేజిలో




నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ వద్ద నూతన బస్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా మంత్రి పి.చంద్రశేఖర్ ప్రక్కన చక్కెర మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.


## లలిత ఆర్థోపెడిక్ హాస్పిటల్

**10.2.95 న శుభ ప్రారంభం**

గడియారం బిల్డింగ్, హాస్పిటల్ రోడ్, గూడూరు

గూడూరులోనే ప్రప్రథమం

ఎముకలు, కీళ్ల నరముల వైద్య విధానములో విశేష అనుభవం
గడించి విదేశాలలో పర్యటించి గూడూరు పట్టణములో
ప్రప్రథమంగా స్విట్జర్‌లాండ్‌లో తయారైన అధునాతన
పరికరాలతో అత్యాధునిక వైద్య సదుపాయాలతో
''లలిత ఎముకల వైద్యశాల''ను 10.2.95 న ప్రారంభించిన
శుభ తరుణాన మా ఆహ్వానాన్ని మన్నించి
విచ్చేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు

యాక్సిడెంట్ ప్రమాదాలకు 24 గంటలు వైద్య సౌకర్యం

హృదయపూర్వక అభినందనములు

**డా॥ పి. నళినీ మోహన్**
M.B.BS., D. ORTHO
ఎముకల, నరముల కీళ్ళు పోలియో వైద్య నిపుణులు

B.R. Ads., Phone : 24851

## నెల్లూరు గుసగుసలు

### పిట్టకథలు

#### సాంబశివరావు వెళ్లిపోయారు!

కలెక్టర్ శ్రీ ఎం. సాంబశివరావు 8 తేది రాత్రి హైదరాబాదు వెళ్లి పోయారు. బదలీ రద్దు కోరుతూ మహిళల ఆందోళన నిరంతరాయంగా సాగుతున్నప్పటికీ, దానితో తనకు నిమిత్తం లేనట్లు అందరికీ థ్యాంక్స్ చెప్పి నిశ్శబ్దంగా వెళ్లిపోయారు.

#### గణపతి సచ్చిదానంద స్వామీజీ రాక

ప్రపంచ వ్యాప్తంగా అశేష భక్త జన సందోహం కల్గిన మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 15 తేది నెల్లూరు విచ్చేస్తున్నారు. దర్గామిట్టలో శ్రీమతి రేబాల సుజాతమ్మ గారు తమ స్వంత ఖర్చుతో, అత్యంత ఘనంగా నిర్మింప జేసిన శ్రీ కృష్ణ మందిరంలో విడిది చేస్తారు. రోజూ సాయంత్రం 5 గంటల వరకూ కీర్తనలు, పూజలు వుంటాయి. 20 తేది వరకు అక్కడే వుంటారు. భక్తులు వచ్చి స్వామిని దర్శించి, తరించాలని కోరుతున్నారు శ్రీకొండా బలరామ రెడ్డిగారు.

#### తెలుగు మహిళ నాగభూషణమ్మ?

జిప్రప ఛైర్మన్ అభ్యర్థిగా డాక్టర్ నాగభూషణమ్మను నిలబెట్టాలని తెలుగు దేశం పార్టీ నిర్ణయించినట్లు వార్త. అయితే ఆమె తనకా పదవి వద్దని, పార్లమెంటు సీటుకు టిక్కెట్ కావాలని అడుగు తున్నారట.

#### జనార్దనరెడ్డితో కెవిఆర్ చెలిమి!

కెవిఆర్ కుటుంబీకులు, మాజీ ఎమ్మెల్యే శ్రీ కెవి సుబ్బారెడ్డితో సహా జనార్దన రెడ్డి గారితో తమ పాత స్నేహాన్ని పునరుద్ధరించు కున్నారు. కెవిఆర్ కుమారుడు శ్రీ కలవకూరు చంద్రశేఖర రెడ్డి, వారి కుటుంబంలో రాజకీయం వాసన వంటబెట్టించుకొని వుండే ఒకే ఒక యువకుడు కలవకూరు విజయ శేఖర్ రెడ్డి నాలుగు రోజుల క్రితం జనార్ధన రెడ్డి గారిని కలిశారు. కెవి సుబ్బారెడ్డి గారు మంచి ముహూర్తం కోసం నిరీక్షిస్తు న్నట్లుంది. నిజానికి వీరెవరికి జనార్ధన రెడ్డి గారితో అభిప్రాయ భేదాలు లేవు. కానీ ఇటీవల కొంతకాలంగా మాగుంట సుబ్బరామ రెడ్డి గారితో స్నేహం చేసి, రాకపోకలు తగ్గి వుండినాయి. అయితే సహజంగానే ఆ దివాణంలో వారికి తగిన మర్యాద, మన్నన లభించ లేదు. దానితో ఎటువంటి పేచీ, తగవు, వివాదం లేకుండా, జనార్ధన రెడ్డి గారితో తమ సంబంధాలు పునరుద్ధ రించుకున్నారు.

మునిసిపల్ ఎన్నికల సమయంలో ఆనం, కెవిఆర్ వర్గాలు కలసి పని చేయడం కాంగ్రెసుకు అదృష్టమే ననాలి. సుబ్బారెడ్డి గారు సరైన సమయంలో సక్రమ నిర్ణయం తీసుకున్నారు. కంగ్రాచ్యులేషన్స్!

#### ఆర్షధర్మ మహాసభ పదివేల నామార్చన

ఆర్షధర్మ మహాసభ ఆధ్వర్యంలో రేపు 12 తేది, విజయ మహల్ గేటు సమీపంలోని ఆంధ్రసభలో శ్రీ ఉమా మహేశ్వర విశిష్ట దశ సహస్ర నామార్చన మహోత్సవం జరుగుతుంది. దంపతులు కలిసి పూజలో పాల్గొనవచ్చు. వివరాలకు చింతా శ్రీరామమూర్తి గారిని కాని, సర్వేపల్లి జగన్నాధం వు గారిని (టెలిఫోన్ :22118) కాని సంప్రదించ వచ్చు.

#### రిజర్వేషన్లు- గందరగోళం

జిప్రప, మండల ప్రాదేశిక నియోజక వర్గాల రిజర్వేషన్ల ప్రహసనం కంప 7 పేజీలో

7 పేజీలో

# నెల్లూరు మునిసిపాలిటీలో మాగుంటతీరెట్లా వుంటుందో?

మునిసిపల్ ఎన్నికలకు ఫిబ్రవరి 23 తేది నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 19 తేది పోలింగ్ జరుగుతుంది.

నెల్లూరు, గూడూరు మునిసిపాలిటీలు హరిజనులకు, కావలి బిసిలకు రిజర్వు అవుతున్నవని అంచనా. తుది నిముషంలో మార్పులు జరిగితే చెప్పలేము. బహుశా ఈ రోజు (10 తేది) సాయంత్రానికి హైదరాబాదు నుంచి ప్రకటన వెలువడ వచ్చు. వార్డులకు సంబంధించి రిజర్వేషన్ల నిర్ణయం 13 తేది ఆయా మునిసిపాలిటీల లోనే జరుగుతుంది.

నెల్లూరు లోని 44 వార్డులలో ఎస్టికి రెండు, ఎస్సికి ఐదు, బిసికి 15, ఓసిలకు 22 లెక్కన విభజించారు. ఇందులో మళ్లీ ఎస్టిలలో ఒకటి, ఎస్సిలలో రెండు, బిసిలలో ఐదు, ఓసిలలో ఏడు వార్డులు మహిళలకు అట్టిపెట్టారు. ఓసిలకు నికరంగా 15 వార్డులు మాత్రమే మిగులుతాయి.

ఆధారపడాలి.. పిసిసి వార్డుల స్థాయిలో బోక్యం చేసుకుంటుందా అన్నది సమస్య. పార్యం ఎమ్మెల్యే శ్రీ రామభూపాల రెడ్డిని నెల్లూరుకు పరిశీలకుడుగా నియమించారు. ఆయన ప్రమేయం ఎంతవరకో తెలియదు. తమ అనుచరుల పేర్లు కొన్ని ఇచ్చి, కొంత వాటా అడిగి, అందరితో కలిసి పని చేస్తారా లేక అసెంబ్లీ ఎన్నికల్లో వలె తెలుగుదేశం అభ్యర్థులతో చేతులు కలిపి కాంగ్రెస్ ఓటమికి శక్తివంచన లేకుండా పనిచేస్తారా అన్నది ఇంకా తెలలేదు.

జిప్రపలు, మండలాల వలె కాక మునిసిపల్ కౌన్సిలర్ల టిక్కెట్లకు ఉభయ పార్టీలలో తీవ్రమైన పోటీ ఏర్పడి వుంది. ఛైర్మన్ పదవి రిజర్వుడు అయినా, టౌన్‌లలో కౌన్సిలర్లకు వ్యక్తిగతంగా వచ్చే గుర్తింపు, విలువలు తెలిసిన వారు కాబట్టి అందరూ ఎగబడుతున్నారు.

తెలుగుదేశంలో వార్డుల టిక్కెట్ల పంపకంపై ఒక అవగాహనకు వచ్చేసి నట్లున్నారు. గూడూరులో మంత్రి, దుర్గాప్రసాద్; నెల్లూరులో రమేషరెడ్డి; కావలిలో వెణుగోపాల రెడ్డి ఆ బాధ్యత లేదా హక్కు స్వీకరించారు. ఛైర్మన్ అభ్యర్థులను మాత్రం ఎన్‌టిఆర్ నిర్ణయిస్తారు.

కాంగ్రెస్‌లో - గూడూరుకు సంబంధించి జనార్దన రెడ్డి ద్వారా ఎల్లసిరి గోపాల రెడ్డిదే పెత్తనం కాబోతుంది. వేమారెడ్డి రామచంద్రా రెడ్డి నిష్క్రమణంతో వాటా అడిగేవారు లేకుండా పోయారు. కావలిలో యానాది రెడ్డి మాటే శివాజ్ఞ. అన్యత వేలు పెట్టే ధైర్యం ఎవరికీ లేదు. నెల్లూరు లోనే పేచీ అంతా. ఆనం, కెవి సుబ్బారెడ్డి, దేవకుమార్ రెడ్డి, సివి శేషారెడ్డిలు సమష్టిగా జనార్ధన రెడ్డి అంగీకారంతో అభ్యర్థుల నిర్ణయం చేయాలనే ప్రయత్నం ఒకటి జరుగుతూంది. జెక, మాగుంటలు ఈ ఎన్నికలకు సంబంధించి ఎట్లా ప్రవర్తిస్తారో, ఏమి నిర్ణయం తీసుకొంటారో తెలియదు. జనార్ధన రెడ్డితో కలయిక వారికి ఇంకా కుదరలేదు. అధికారికంగా టిక్కెట్లు ఇవ్వవలసిన ఆనం సంజీవ రెడ్డి గారితో వారికి మాటలు లేవు. అందువల్ల వారు పిసిసిపై


ఫోన్ నంబరు మార్పు

మా ఫోన్ నంబరు మారింది

ప్రస్తుతం

31503

గమనించప్రార్థన

వి. అనంతరామయ్య

అడ్వకేట్, నెల్లూరు



## అభినందనలు







మంత్రిగా శ్రీ ప్రసన్నకుమార్ రెడ్డి, శాసనసభ్యునిగా శ్రీ చంద్రమోహన రెడ్డి గార్లు తొలి శాసనసభా సమావేశాలలో తమ వాణి విన్పించి, తమ తమ నియోజక వర్గాలలో ప్రజలకు సన్నిహితంగా మెలగుతున్నందుకు, ప్రజాభిమానం పొందుతున్నందుకు సంతోషిస్తూ శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

**C.V. శేషారెడ్డి**

ఇస్కపాళెం

సర్వేపల్లి నియోజక వర్గం



## భూమి కావలెను

ప్రముఖమైన ఒక ఆగ్రో టెక్ కంపెనీకి నెల్లూరు పట్టణము నుండి 40 లేదా 50 కి.మీ. పరిధిలో 250 నుండి 400 ఎకరముల వరకు ఎర్రమట్టి నేల, నీటి వసతి కలిగి ఎకరా ధర 5,000/- నుండి 6,000/- లోపుగా వుండి ఏ విధమైన ఇబ్బందులూ లేని భూమి కావలెను. భూమి సర్వే నెంబర్లు, ఇతర పూర్తి వివరములతో సంప్రదించండి.

ఫోన్ నెం: 0861 - 23831

(నెల్లూరు)

# "తెలుగులో చేజార్చుకున్న డబ్బు తమిళంలో రాబట్టుకోవాలని చూస్తున్నా"

"యమలీల" చిత్రాన్ని తమిళంలో "లక్కీ మాన్" గా నిర్మిస్తున్న సన్నారు కాట్రగడ్డ ప్రసాద్. "తెలుగు సినిమా ఫీల్డు పరిస్థితి బాగా లేదు. అందుకే తమిళంలో సినిమాలు తీస్తున్నాను. ఈ "లక్కీ మాన్" చిత్రం తర్వాత 'మేజిక్ మాన్' చిత్రం తీస్తాను. హిందీలో రవిరాజా పినిశెట్టి దర్శకత్వంలో ఒక చిత్రానికి పూజ చేశాను. ఇందులో అనిల్ కపూర్, అరుణా ఇరానీ, శారుఖాన్, శక్తి కపూర్ నటిస్తున్నారు. అక్టోబర్‌లో విడుదల అవుతుంది. తెలుగు చిత్రాలలో పోగొట్టుకున్న డబ్బును తమిళ, హిందీ చిత్రాల ద్వారా పొందాలని నా ఆశ!" అన్నారాయన.

## ఏ.ఎం. రత్నం "సంకల్పం"

"ఫిబ్రవరి 18 నుంచి పది రోజుల పాటు ఊటీలో రెండు పాటలు, కొన్ని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాం." అన్నారు దర్శక నిర్మాత ఏ.ఎం. రత్నం. మార్చి 17 నుంచి 25 వరకూ రాజమండ్రిలో ఆఖరి షెడ్యూల్ జరుగుతుంది." అన్నారాయన. ఈ సంకల్పం చిత్రంలో జగపతి బాబు, గౌతమి, జయసుధ, చంద్రమోహన్, సత్య నారాయణ, సుధాకర్, బ్రహ్మానందం, ఆత్రేయ లక్ష్మి నటిస్తున్నారు. మాటలు : పరుచూరి సోదరులు, సంగీతం : కోటి.



అమ్మాయి కాపురం చిత్రంలో ఒక దృశ్యం

# నాగార్జున కొడుకు నటుడుగా హాస్య చిత్ర నిర్మాణం!

అభిమాన సంఘాల వారు అప్పుడప్పుడు కొన్ని తమాషాలు చేస్తూంటారు. ఇటీవల వెంకట్ అక్కినేని "సిసింద్రీ" అనే టైటిల్‌ను రిజిష్టర్ చేశారు. దానికి కథను అనుకున్నారు కూడా. ఇది చదివిన నాగార్జున అభిమానులు "సిసింద్రీ" సినిమాను ఆయన పుత్రుడు అఖిల్‌తో తీయమని ఉత్తరాలు మీద ఉత్తరాలు రాస్తున్నారట. ముఖ్యంగా "ఘరానా బుల్లోడు" సెట్‌లో అఖిల్ ఉండగా తీసిన చిత్రాన్ని పంపిస్తూ, "ఈ సిసింద్రీతో మీ కొత్త చిత్రాన్ని తీయాలి సుమా!" అని ఉత్తరాలు రాస్తున్నారట. "మేం అనుకునే సిసింద్రీ యువకుడు." అని అన్నపూర్ణ స్టూడియోస్ అధినేతలు ఎంత మందికని తిరిగి ఉత్తరాలు రాయగలరు?

## చిత్రనిర్మాణం అక్కినేని అఖిల్‌తో

తాజా పరిణామం... అఖిల్ ప్రధాన పాత్రధారిగా తన వద్ద సంపూర్ణ హాస్య చిత్ర కథ సిద్ధంగా ఉందని డైరెక్టర్ శివ నాగేశ్వర రావు చెప్పగా నాగార్జున ఆ కథ విన్నారు. ఆయనకు నచ్చింది. ఈ చిత్రాన్ని ఆయనే "గ్రేట్ ఇండియా ఎంటర్ టైనర్స్" అనే పతాకంలో నిర్మించడానికి నిశ్చయించారు. అఖిల్, శరత్‌బాబు, గిరిబాబు, సుధాకర్, తనికెళ్ల భరణి, అలీ, ఎవిఎస్, శివాజీరాజా, బ్రహ్మానందం, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, గుండు హనుమంత రావు పాత్రధారులు. కథ : జనార్దన మహర్షి, మాటలు: మరుధూరి రాజా, సంగీతం : కోటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రమేష్.

## సింగీతం దర్శకత్వంలో చిరంజీవి

చిరంజీవి ఇంత కాలానికి సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో నటిస్తున్నాడు. "నేను మునుపటిలా కథ, స్క్రీన్‌ప్లే గురించి ఆయాస పడవలసిన అవసరం లేదు. సెట్‌కు వెళ్లి డైరెక్ట్ చేస్తే చాలు. మొత్తం మీద చిరంజీవి చిత్రానికి నేను దర్శకత్వం వహించి నట్లుంటుంది." అన్నారు సింగీతం తన మిత్రుడొకరితో. ఇది ఫాంటసీ కాస్త మిక్స్ చేసిన చిత్రమని

**మద్రాసు సినిమా వార్తలు**

నిర్మాత అశ్వనీదత్ అంటున్నారు. త్వరలో సెట్స్‌కు వెళ్తుంది చిత్రం.

## ఫిబ్రవరి విడుదలలు

జనవరిలో విడుదల కావల్సిన చాలా చిత్రాలు వాయిదా పడ్డాయి. కొన్ని పూర్తి కాలేదు. కొన్నిటికి బిజినెస్ కాలేదు. "రాజసింహ, లేడీబాస్, కొండపల్లి రత్తయ్య, గాడ్‌ఫాదర్, లింగబాబు లవ్‌స్టోరీ, అల్లుడా మజాకా, లీడర్, రైల్వే కూలీ, అమ్మోరు, సూర్యపుత్రులు" ఈ చిత్రాలు జనవరిలోనే విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఒకటి రెండు చిత్రాలకు మాత్రం కొనుగోలు దారులు ఉన్నారు

10వ పేజీలో

*సంకల్పం బాగున్నా, చిత్రీకరణ చతికిలబడింది*

# ఆస్తిమూరెడు - ఆశబారెడు

కమర్షియల్ విలువలతో కూడుకున్న చిత్రాల వెల్లువ మధ్య కుటుంబ కథలు కలిగిన చిత్రాలు అడపా దడపా దర్శన మిస్తూనే వున్నాయి. అటువంటి కుటుంబ గాథా చిత్రమే సి.ఎం. కృష్ణ నిర్మించిన "ఆస్తి మూరెడు - ఆశ బారెడు". తమిళంలో బాగా హిట్టయిన "వరవు ఎట్టణా - సెలవు పత్తణా" చిత్రాన్ని ఆధారంగా చేసుకొని ఈ తెలుగు చిత్రాన్ని నిర్మించారట.

"ఆస్తి మూరెడు - ఆశ బారెడు" - అనగానే దాదీ చాలని సంపాదనతో సతమతమవుతూ శ్రీమంతుడిలా సర్వ సుఖాలు అనుభవించాలనే కోరికలు కోరే మధ్యరకం కుటుంబీకులకు సంబంధించిన కథ అనిపిస్తుంది. ఇది

## గ్రిగోరా

అక్షర సత్యం. మొండి గోడమీద కూర్చొని మేడలో నివసించాలని ఆశపడే దురాశపరుల జీవిత కథే ఇది. మధ్య తరగతి కుటుంబాల్లో నిత్యమూ ఎదురయ్యే అనేక సమస్యలకు ప్రతి రూపమే ఈ చిత్రం కథ. మనిషి తనకున్న దానితో సంతృప్తిచెంది ఆశల్ని అతిగా పెంచుకోకుండా సుఖవంతమైన జీవితాన్ని సాగించాలన్న సందేశాన్ని ఈ చిత్రం అందిస్తోంది.

ఈ చిత్రంలో మూడు కుటుంబాలున్నాయి. అందులో రాఘవ (శోభన్‌బాబు) జానకి (జయసుధ)లది మధ్యరకం కుటుంబం. రెండవ కుటుంబం (బాబూమోహన్, కోవై సరళ) కూడా మధ్యరకమే. ఇక మూడవ కుటుంబం రాయుడు (కోట శ్రీనివాసరావు) ఆయన భార్య (కె.విజయ) సంపన్నులు. ఇందులోని రెండు మధ్యరకం కుటుంబాలు చాలినంత డబ్బులేక సరైన ఆహారం లేక, వినోదాలు విహారాలు లేక, స్తోమతకు మించిన కోరికలతో సమస్యల్ని కొనితెచ్చు కుంటుంటారు. మూడవ సంసారం అపరిమితంగా డబ్బుండి గూడా క్షణం తీరుబడి లేకుండా తిరుగుతూ మాటల గారడితో, మోసాల బాటలో ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తుంది. ఈ రెండు మధ్యరకం కుటుంబాలు తమని అందరూ గుర్తించాలనే భేషజానికి పోయి తామే త్రవ్వకున్న ఆశల గోతుల్లో తామే పడతారు. మూడో కుటుంబం తమ

12వ పేజీలో


లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడిమేడ్స్

విమల్ జంక్షన్

కాపువీధి ఫోన్ : 25420 నెల్లూరు.

ప్రతి రూ. 200/- కొనుగోలు పై ఒక ఉచిత కూపన్ పొందండి. విలువైన బహుమతులు గెలుపొందండి.

| మొదటి బహుమతి | ద్వితీయ బహుమతి | తృతీయ బహుమతి |
| --- | --- | --- |
| హీరోహోండా సిడి 100 మోటార్ సైకిల్ | కెల్వినేటర్ ఫ్రిజ్ (165 లీటర్లు) | క్రౌన్ టి.వి. (51 సెం.మీ) బ్లాక్ & వైట్ |

ఆథరైజ్‌డ్ డీలర్స్ Raymond's Park Avenue



నిర్మల వక్కపొడి

చేతితో తాకకుండా పూర్తిగా యంత్రాల సహాయంతో తయారౌతున్న నిర్మల వక్కపొడి.

15 పైసల పొట్లాలు రుచి చూడండి.



CROWN-TV




సాయిబాబా సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫో.నెం. 25428

## చిత్రసమీక్ష

9 వపేజీకొరవ

స్వార్థం కోసం గోతులు త్రవ్వి సమాజాన్ని ఆ గోతుల్లోకి తోస్తుంది. అది చాలా ప్రమాదకరమైన కుటుంబం.


ఈ మూడు కుటుంబాలే గాక మరో యిద్దరు ముఖ్యమైన వ్యక్తులున్నారు. అందులో ఒకరు మద్యం వ్యాపారంలో మునిగి తేలే ఎమ్మెల్యే (కాస్ట్యూమ్ కృష్ణ). రెండవ వ్యక్తి గుప్త ( కోడిరామకృష్ణ). అది ఒక ప్రత్యేకమైన పాత్ర. సూత్రధారి పాత్ర. ఇలాంటి పాత్రలు సమాజానికి చాలా అవసరం. ఎందుచేతనంటే మంచి మార్గంలో అందరి సమస్యలనూ పరిష్కరిస్తుంది ఈ పాత్ర. ఈ పాత్రలో దర్శకుడు కోడి రామకృష్ణ హుషారుగా కనిపించి వ్యంగ్య ధోరణిలో మంచి వినోదం అందించాడు. చెన్నారెడ్డి స్టిక్ చేత బట్టి ఒక పిక్నిక్‌లో " అనగనగా కథలు ఆ కాశీ మజిలీలు గజిబిజిగా కదులు " - అని పాడుతూ హనుమంతుడిలా కుప్పి గంతులేస్తూ గమ్మత్తుగా నటించాడు.

కథలో పెద్దగా బలం లేదు. రాఘవ మధ్య రకం కుటుంబీకుడుగా జబ్బంది పడుతూ వుంటాడు. ఉన్నట్టుండి ఆయన కూతురుకు జబ్బు చేస్తుంది. చికిత్సకు పదివేలు అవసర మవుతుంది. ఆ డబ్బు కోసం లంచం తీసుకోవటం, పట్టుబడటం జైలు పాలవటం జరుగుతుంది. జైలు నుంచి తిరిగొచ్చిన రాఘవకు నిరుద్యోగం ఎదురవుతుంది. మద్యం వ్యాపారియైన ఎమ్మెల్యే వద్ద ఉద్యోగిగా చేరతాడు. ఎమ్మెల్యే మద్యం లారీలను రాయుడు మనుషులు అడ్డగిస్తారు. రాఘవ వాళ్లను చితక బాదుతాడు. ఎమ్మెల్యేకు, రాయుడుకు మధ్య విరోధం రేగుతుంది. అలా కథ వేరే దారి పట్టేస్తుంది.

మధ్య రకం కుటుంబీకులు అనుభవించే బాధలు, వారి మితిమీరిన ఆశలను చక్కగా చూపలేక పోయాడు దర్శకుడు. వినోదానికి హింసకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చాడు. చిత్రం మొదటి భాగం వినోదంతో, పాత్రల పరిచయాలతో, వారి మేనరిజాలతో కొంత ఉత్సాహంగా సాగుతుంది. రెండవ భాగం నీరసంగా సాగిపోతుంది. మధ్య రకం కుటుంబాల్లోని సాధక బాధకాలను చూపాలన్న ఉద్దేశంతో ప్రారంభమైన చిత్రం అందులో విఫలం కావటంతో, ఒక సాధారణ చిత్రంగా మిగిలి పోయింది. ఈ చిత్రం చూసిన తర్వాత కోడి రామకృష్ణ దర్శకత్వంలో రెండవ స్థానంలోకి జారిపోయాడా అనిపిస్తుంది.

రాజేంద్రకుమార్ సంభాషణలు, వెన్నెలకంటి, వర్మ, గణేష్ పాటలు బాగున్నాయి. రాజ్ - కోటి సంగీతం, కోడి లక్ష్మణ్ ఫోటోగ్రఫీ బాగున్నాయి.

శోభన్ బాబు, జయసుధ జంట ముఖాల్లో ముసలితనం కనిపించినా వారి నటనలో కుర్రదనం కనిపించింది. బాబూమోహన్ హాస్యం బాగుంది. కోట శ్రీనివాసరావు హడలెత్తించాడు. హీరో కృష్ణను ఒక అతిథి పాత్రలో చూపించారు. ఇన్ని అవస్థలు పడ్డా చిత్రం సాధారణ స్థాయినుంచి ఎదగలేక పోయింది.




జిల్లా వార్తలు
10 పేజీ కొరవ

అధికారిగా బదలీ జరిగిన వెంటనే తన బాధ్యతలను జాయింట్ కలెక్టర్‌కు అప్పగించిన సాంబశివ రావు వంటి వ్యక్తి జిల్లాకు తిరిగి కలెక్టర్‌గా వస్తారన్న నమ్మకం లేదన్నారు 'కలికి'.

### కనుపర్తిపాడు క్రికెట్ పోటీలు 12న ప్రారంభం

అనివార్య కారణాల వల్ల గత నెలలో వాయిదా పడ్డ మధు మెమోరియల్ క్రికెట్ పోటీలు ఈ నెల 12 తేదీ నుండి కనుపర్తిపాడు జి.పి.పి. స్కూలు గ్రౌండ్‌లో ప్రారంభ మవుతాయి. 16 సంవత్సరాల లోపు వయస్సు కల్గిన క్రీడాకారుల జట్లు పోటీలో పాల్గొనేందుకు అర్హులు. టోర్నమెంట్ తేదీ ఇంతకు ముందు ఎంట్రీలు వచ్చిన జట్ల వారికి తెలిపినట్లు కనుపర్తిపాడు యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి. రమణారెడ్డి తెలియ జేస్తున్నారు. అదనపు వివరాల కోసం తనను సంప్రదించ మంటున్నారు.

### చెన్నూరు మిత్రమండలి దంతవైద్య శిబిరం!

చెన్నూరు మిత్ర మండలి 5 తేదీ చెన్నూరులో ఉచిత దంతవైద్య శిబిరాన్ని నిర్వహించింది. శిబిరాన్ని తిప్పవరప్పాడు ప్రభుత్వ పశు వైద్యులు డాక్టర్ మాధవ రావు ప్రారంభించారు. నెల్లూరుకు చెందిన డాక్టర్ ఎన్.శివ కుమార్, గూడూరు డాక్టర్ ఎం. మధుసూదన రావు పాల్గొని రోగులను పరీక్షించారు.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,